
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

****



నల్లగొండ

5

శనివారం 8 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.0 । కనిష్ఠం 19.2



నామినేషన్ దాఖలుచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

జోరుగా నామినేషన్లు

» ఒక్కరోజే 13 మంది దాఖలు » నామినేషన్ దాఖలుచేసిన ప్రధాన అభ్యర్థులు » మిగిలింది ఒక్కరోజే

నల్లగొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో పోటీచేసేందుకు అభ్యర్థుల నామినేషన్లు ఊపందుకున్నాయి. నల్లగొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్ల సందర్భంగా శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. శుభ ముహూర్తం కావడంతో పాటు, నామినేషన్ల దాఖలుకు సోమవారం వరకే గడువు ఉండడంతో శుక్రవారం ప్రధాన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన సంఘాల నేతలు నామినేషన్ల దాఖలుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో రావడంతో నల్లగొండ పట్టణంలో ఎక్కడచూసినా సందడి కొనసాగింది. శుక్రవారం ఒక్కరోజే 13 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, ఇప్పటివరకు మొత్తం 19మంది నామినేషన్లు దాఖలు చేశారు.

● ప్రధాన అభ్యర్థుల నామినేషన్లు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపడుతున్న ప్రధాన అభ్యర్థులు సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పులి సరోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ శుక్రవారమే మద్దతుదారులతో కలిసి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు రిటైర్డ్ డీఈవో యేలే చంద్ర మోహన్, ఎస్.సుందర్‌రాజు, దామెర బాబూరావు, తలకోల పురుషోత్తమ్‌రెడ్డి, డాక్టర్ కొలి పాక వెంకటస్వామి, చలిక చంద్రశేఖర్, కంటె సాయన్న, జంగిటి కైలాసం శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు.

● గడువు సమీపిస్తుండడంతో నామినేషన్ల ఊపు

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల దాఖలుకు సోమవారంతో గడువు ముగుస్తుంది. శని, ఆదివారం వరుసగా సెలవులు ఉండడంతో శుక్రవారమే శుభ ముహూర్తం ఉండడంతో కీలకమైన అభ్యర్థులంతా ఈ రోజే నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన అభ్యర్థులు వారికి మద్దతు ఇచ్చే కీలక సంఘాల నేతలతో కలిసి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన నర్సిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ

మిగతా 7వ పేజీలో...

నామినేషన్ కౌంటర్ 5వ రోజు

తేదీ	దాఖలైన నామినేషన్లు
3న	1
4న	0
5న	2
6న	3
7న	13
మొత్తం	19



నామినేషన్ దాఖలు చేస్తున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



బోనస్ కోసం నిరీక్షణ

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.49.60కోట్ల పెండింగ్

ఆరుగాలం కష్టించి సన్నరకం ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తామని హామీ ఇచ్చింది. సన్నరకం ధాన్యాన్ని రైతులు మిల్లుల్లో విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించింది. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2320తోపాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపింది. దీంతో రైతులు వానాకాలం సీజన్‌లో సన్నరకాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. దానికి సంబంధించి ప్రభుత్వం నుంచి మద్దతు ధరకు సంబంధించిన డబ్బులు రైతులకు అందించారు. కానీ నేటికీ చాలామంది రైతులకు బోనస్ డబ్బులు మాత్రం అందించలేదు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్))

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కొంతమంది రైతులు దొడ్డురకం, సన్నరకం ధాన్యం విక్రయించారు. ప్రభుత్వం జిల్లాలో వానాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆ కేంద్రాల్లో విక్రయించే ధాన్యానికి మద్దతు ధర కల్పించింది. మద్దతు ధరకోసం కొంతమంది రైతులు మార్కెట్, మిల్లులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్నరకం ధాన్యానికి మాత్రం మద్దతు ధరతోపాటు అదనంగా బోనస్ ప్రకటించారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావాల్సి ఉంది. రోజులు గడుస్తున్నా జిల్లాలో ఇంకా కొంతమందికి బోనస్ డబ్బులు చేతికిరాలేదు. ఖరీఫ్ ముగిసి యాసంగి ప్రారంభమై నెలలు గడుస్తున్నా బోనస్ కోసం నిరీక్షిస్తున్నారు.

రైతులకు అందని బోనస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం విక్రయించిన రైతులందరికీ మద్దతు ధరకు సంబంధించిన డబ్బులు విడతల వారీగా అందాయి. కానీ బోనస్ డబ్బులు అందలేదు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా 316 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వానాకాలం సీజన్‌లో దొడ్డురకం, సన్నరకం కలిపి మొత్తం 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే...

మిగతా 7వపేజీలో

ఉమ్మడి జిల్లాలో 1.97లక్షల మెట్రిక్ టన్నులు



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన సన్నరకం ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర డబ్బులు విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతుల నుండి 1.97లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలుచేశారు. దానికి బోనస్ రూపంలో ప్రభుత్వం రూ.122కోట్లు చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతానికి రూ.72.85కోట్లు చెల్లించగా ఇంకా రూ.49.60కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

● పాతగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పాతగుట్టలో పుణ్యాహవాచన జలంతో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు ●6లో..

మాతా శిశుమరణాలు తగ్గించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని సవాల్‌గా తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. సాంకేతికత ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాల్లో మనిషి ముందుకెళ్తున్నా అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ ప్రసవానంతరం మాతా శిశు మరణాలు సంభవించడం బాధాకరమన్నారు. ఇకపై జిల్లాలో ఇలాంటి మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలన్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో మాతా శిశు మరణాలు సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేయాలన్నారు. రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో వీటి సంఖ్య తగ్గిందని, అందుకు అభినందనీయమన్నారు. మున్ముందు మాతా శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. అందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. అంతేగాక బాలింతలు సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. గర్భం దాల్చిన మహిళల ఇంటింటికి ఆశా కార్యకర్తలు వెళ్లి వారికి ఆరోగ్యపర సలహాలు, సూచనలు అందించాలన్నారు. అవసరమైతే వైద్యాధికారులు గర్భిణులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. ప్రసవం కష్టమయ్యే కేసులు, కవల పిల్లలు, హైరిస్క్ కేసులను మాత్రమే జీజీహెచ్, ఏరియా ఆసుపత్రులకు పంపించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎమ్మెల్సీ ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్



శిక్షణలో మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నిక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పీవో, ఏపీవో, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికను సమర్థంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రదర్శించడం, ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాలపై పీవోలకు పట్టుండాలన్నారు. బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్‌కు ముందు వాటిని ఏజెంట్ల సమక్షంలో తెరిచి చూపించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలపై పీవో, ఏపీవోలకు అవగాహన ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటర్లు ప్రాధాన్య క్రమంలో ఓటు వేస్తారని, అందుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వైలట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వినియోగించాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఎన్నికలో ఫాం-16 అత్యంత కీలకమని, బ్యాలెట్ పేపర్ విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. వినియోగించిన బ్యాలెట్ల సీరియల్ నంబర్లను నమోదుచేసుకొని సమర్పించాలన్నారు. పీవో డైరీ అత్యంత కీలకమని, నిబంధనల ప్రకారం దీన్ని పూరించాలన్నారు. స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్లపై అవగాహన ఉండాలని, మరోసారి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఎన్నిక నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, ఎల్డీఎం శ్రామిక్, ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజురెడ్డి, తదితరులు ఉన్నారు.

పరిహారం ఇస్తేనే పనులు : నిర్వాసితుడి ఆందోళన

మర్రిగూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పరిహారం, పునరావాసం కల్పించాలని నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులు శనివారం ఆందోళన నిర్వహించి పనులను అడ్డుకున్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితుడు మాదగోని యాదయ్య ఇళ్లు, భూమి కోల్పోయినా అధికారులు తనను అర్హులుగా గుర్తించలేదని తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకుని ఆత్మహత్యకు పాల్పడుతానన్నారు. గ్రామాన్ని ఖాళీ చేయాలని ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అధికారులు బెదిరిస్తున్నారని, ఒత్తిడి చేస్తే పెట్రోల్ పోసుకుని తగలబడుతానని హెచ్చరించాడు. దీంతో అధికారులు పనులు నిలిపివేయగా, యంత్రాలు వెనుదిరిగి వెళ్లాయి.



భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

చెర్వుగట్టు రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండంలోని నిప్పు కణికలపై భక్తులు, శివసత్తులు నడిచేందుకు పోటీపడ్డారు. ●6లో..

త్రిపిటక సద్ధమ్మ సజ్ఝాయనా పఠనోత్సవం



మహాస్తూపం లోపల బుద్ధుడి ప్రతిమ వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్మితా సబర్వాల్ ●7లో..

ప్రశ్నించే గొంతుకను

చట్ట సభలకు పంపాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న యుటీఎఫ్ నాయకులు

నల్లగొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకను మండలికి పంపాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణ కోసం పేద ప్రజలకు సమానమైన నాణ్యమైన విద్యను అందించేందుకు శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన కీలకపాత్ర పోషించే అవకాశం కల్పించాలన్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠికి నామినేషన్ల పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గురుకుల ఉపాధ్యాయుల సంఘం చైర్మన్ మామిడి నారాయణ, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్, నాయకులు ఎ.వెంకట్, తిరుపతి, బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, నర్రా శేఖర్‌రెడ్డి, వడ్యా రాజు, ఎడ్ల సైదులు, నలపరాజు వెంకన్న, అరుణ, రమాదేవి, పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణమే ఆర్‌పీఎఫ్ లక్ష్యం



సురక్షా సమ్మేళన్‌లో మాట్లాడుతున్న ఆర్‌పీఎఫ్ డీఐజీ మహ్మద్ శాదన్ జెబ్ ఖాన్

ఆర్‌పీఎఫ్ డీఐజీ మహ్మద్ శాదన్ జెబ్ ఖాన్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సురక్షితంగా గమ్యానికి చేర్చడమే ఆర్‌పీఎఫ్ లక్ష్యమని ఆర్‌పీఎఫ్ డీఐజీ (చీఫ్ సెక్యూరిటీ కమిషనర్) మహ్మద్ శాదాన్ జెబ్ ఖాన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఆర్‌పీఎఫ్ స్టేషన్‌ను ఆయన తనిఖీచేసి ప్రయాణికుల ప్రాంగణం, వారికి అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, రైల్వే స్టేషన్‌లో మొక్క నాటారు. అంతకు ముందు ఆర్‌పీఎఫ్ డీఐజీని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కలిశారు. ఈ సందర్భంగా రైల్వే భద్రతపై పలు విషయాలు చర్చించారు. శాదాన్ జెబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రయాణికుల క్షేమమే తమకు ముఖ్యమన్నారు. రైళ్లలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం గస్తీ నిర్వహిస్తామన్నారు. ప్రయాణికులు ఏమైనా ఇబ్బందులకు గురైతే హెల్ప్ లైన్ నంబర్ 139కు ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే వారికి సహాయం అందజేస్తామన్నారు. అనంతరం నల్లగొండ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన సురక్షా సమ్మేళన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఆయన వెంట అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ శైలేష్‌కుమార్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేందర్‌గౌడ్, ఉన్నారు.

వైభవంగా అగ్నిగుండాలు




హాజరైన భక్తులు, అగ్నిగుండం దాటుతున్న భక్తురాలు

● చెర్వుగట్టు క్షేత్రానికి పోటెత్తిన శివసత్తులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవం వైభవంగా జరిగింది. అగ్నిగుండంపై నడిచేందుకు భక్తజనం పెద్దసంఖ్యలో తరలివచ్చింది. పెద్దసంఖ్యలో శివసత్తులు తరలివచ్చి భక్తి విశ్వాసాలను చాటారు. ఆ నిప్పు కణికలపై నడిచేందుకు శివసత్తులు పోటీపడ్డారు. శంఖనాథాలు, ఢమరుక చప్పుళ్ల మోగుతుండగా అగ్నిగుండాల మహోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. తొలుత కల్యాణ మంటప సమీపంలో ఏర్పాటుచేసిన అగ్నిగుండం వేదిక వద్దకు ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణల మధ్య పర్వత వాహన సేవతో తీసుకునివచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం సూర్యోదయానికి ముందే అర్చకులు ద్రవ్యాలను పోగేసి అగ్నిమదనం చేశారు. అనాదిగా వస్తున్న ఆచారం మేరకు తొలుత వీరముష్టి వంశస్థులు ప్రభతో పాటుగా ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, సహార్చకులు శ్రీకాంత్‌శర్మ, సతీశ్‌శర్మ, సురేశ్‌శర్మ తదితర అర్చకులు అగ్నిగుండంపై నడిచారు. ఉదయం ఐదు గంటలకు మొదలైన కార్యక్రమం తొమ్మిది గంటల వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఆర్డీవో యానాల అశోక్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఉత్సవ అధికారి బీ కృష్ణ, ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఆర్‌ఐ తరుణ్, కాంగ్రెస్ నాయకులు రేగట్టె నర్సిరెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, వారాల రమేశ్, నవీన్‌రెడ్డి, మల్గ శంకర్, శ్రీకాంత్, ఆలయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్‌ఐ క్రాంతి కుమార్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లుచేశారు.

ఛాంబర్ల వారీగా

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ పర్యాయం పోలీసులు బారికేడ్ల వ్యవస్థను పటిష్ఠం చేశారు. కల్యాణ మండప విస్తరణలో నూతనంగా నిర్మించిన హాల్‌ను 15 ఛాంబర్లుగా బారికేడ్లతో ఏర్పాటుచేశారు. ఒక్కో ఛాంబర్‌లో భక్తులు ఖాళీ అయిన తర్వాత ఇంకో ఛాంబర్‌ను వదులుతూ తోపులాటకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో భక్తులు సులభంగా అగ్నిగుండ ప్రవేశం చేసేందుకు వీలైంది.

అగ్నిగుండాల కట్నాలు రూ.1,03,350లు

అగ్నిగుండాల సందర్భంగా భక్తుల నుంచి కానుకలుగా రూ.1,03,350 సమకూరినట్లు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. గతేడాది రూ.60,580 లు మాత్రమే రాగా ఈ ఏడాది రూ.40,000లు ఎక్కువగా లభించాయి.

స్వస్తివాచనంతో అంకురార్పణ

● మొదటిరోజు పాతగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవ పూజల్లో భాగంగా కంకణధారణ ఘట్టం

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న పాతగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వస్తివాచనంతో ప్రారంభమయ్యాయి. పాతగుట్ట ఆలయ మండపంలో విష్వక్సేనుడికి పూజలు జరిపి ఉత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. మంత్రించిన ఘటాల్లోని జలాలతో పుణ్యాహవచనం చేసి ఆలయ పరిసరాలలో మంత్రజలంతో సంప్రోక్షణ జరిపారు. అనంతరం ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేసి విశేషపూజల తర్వాత బ్రహ్మోత్సవాలకు తెర తీశారు. రక్షాసూత్రాలను వేదమంత్రాలతో పూజించి స్వామి, అమ్మవార్లకు, నిర్వాహకులకు, భక్తులకు కంకణధారణ చేశారు. మహోత్సవాలలో ముక్కోటి దేవతలను ఆహ్వానించే ప్రక్రియ స్వస్తివాచనమని, స్వామి, అమ్మవార్లను దీక్షాపరులను చేస్తూ రక్షాసూత్రధారణ జరిపినట్లు ఆచార్యులు వివరించారు.

అంకురారోపణ, మృత్స్యంగ్రహణం

నిత్యారాధనల అనంతరం సాయంత్రం అంకురారోపణ, మృత్స్యంగ్రహణం నిర్వహించేందుకు తిరువీధిలోని స్వామివారి కల్యాణమండపం వద్ద పుట్టమట్టికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచార్యులు పుట్టమట్టి తెచ్చి పాలికలలో నవధాన్యాలను విత్తి అంకురారోపణ పర్వాలు చేపట్టారు. విత్తనాలు కలిగిన పుట్టమన్నును పాలు, శుద్ధజలంతో నిత్యం తడిపి ఉత్సవసమాప్తి వరకు విత్తనాలు అంకురించిన విధంగా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని, అందుకే శ్రీ వైష్ణవ దేవాలయాల్లో ఈ వేడుకలను నిర్వహిస్తారని పూజారులు వివరించారు. బ్రహ్మాండనాయకుడి మహోత్సవాల సందర్భంగా అర్చకులకు, రుత్వికులకు ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, అధికారులు దీక్షావస్త్రాలను అందజేశారు. పూజాపర్వాలను ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు బృందం నిర్వహించగా వేడుకల్లో ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవచార్యులు, భట్టర్ సురేంద్రచార్యులు, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




పుట్టమన్ను తీసుకువస్తున్న అర్చకులు, ఈవో భాస్కర్‌రావును ఆశీర్వదిస్తున్న ప్రధానార్చకుడు లక్ష్మీనరసింహచార్యులు

పాతగుట్ట మెట్ల మార్గం సుందరీకరణ

పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మెట్లమార్గం సుందరీకరించారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకునేందుకు కొండబండపైనే మెట్లను తీర్చిదిద్దారు. భక్తులు అక్కడే ఉన్న పుష్కరిణిలో పుణ్యస్నానాలు చేసి పక్కనే ఉన్న క్షేత్రపాలకుడి దర్శించుకున్న తర్వాత స్వయంభువులను దర్శించుకోవడం ఆనవాయితీ. గతేడాది నుంచి గ్రానైట్‌తో మెట్లు, (ఎస్ఎస్ రేలింగ్) స్టీల్‌పైపు బిగించి అందుబాటులోకి తెచ్చారు.

వైభవంగా సువర్ణ పుష్పార్చన, ఊంజల్ సేవోత్సవాలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారిని అలంకార సేవలో తీర్చిదిద్దారు. అనంతరం అద్దాల మండపం ఊంజల్ సేవోత్సవాలు నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.15,62,948 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ భాస్కర్‌రావు తెలిపారు.

కాల్వలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



నారాయణమ్మ (ఫైల్)

సూర్యాపేట క్రైం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి వెళ్లిన వృద్ధురాలు నాగార్జునసాగర్ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం వెలుగుచూసింది. పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, మృతురాలి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డకు చెందిన ఎల్కా నారాయణమ్మ(76) ఈ నెల 3వ తేదీన హుజూర్‌నగర్‌లో నివాసముంటున్న సోదరి ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. ఒక రోజు గడిచినా హుజూర్‌నగర్‌కు వెళ్లలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల నివాసాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఈ నెల 4వ తేదీన పట్టణ పోలీసులకు కుమారుడు పాపిరెడ్డి ఫిర్యాదుచేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేశారు. కాగా నడిగూడెం సమీపంలోని నాగార్జునసాగర్ కాల్వలో నారాయణమ్మ మృతదేహం శుక్రవారం లభ్యమైంది. నారాయణమ్మకు కొంతకాలంగా మానసిక స్థితి సరిగా ఉండడంలేదని అందులో భాగంగానే కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని కుటుంబ సభ్యులు, పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని కాల్వలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

చెరువులో గాలింపు



చెరువు వద్ద గాలింపులో పోలీసులు, స్థానికులు

బీబీనగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) :యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఆచూకీ తెలియకుండాపోయిన వ్యక్తి దుస్తులు, చెప్పులు చెరువు కట్టపై కనిపించడంతో పోలీసులు గాలింపు మొదలుపెట్టారు. చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న అనుమానంతో శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఫిర్జాదిగూడకు చెందిన చంద్రయ్య (59) కిడ్నీ సంబంధిత వ్యాధులతో డయాలసిస్ కోసం ప్రతి రోజూ ఘట్కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్తుంటాడు. ఈ క్రమంలో చంద్రయ్య గురువారం డయాలసిస్ కోసం ఇంటి నుంచి ఆసుపత్రికి బయలుదేరారు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు అన్నిచోట్లా వెతికారు. ఈ నేపథ్యంలో బీబీనగర్ చెరువు కట్టపై దుస్తులు, చెప్పులు పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. అప్పటికే చంద్రయ్య కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులకు చెరువు కట్టపై గుర్తించిన దుస్తులు, చెప్పులను చూపించగా చంద్రయ్య దుస్తులుగా కుటుంబసభ్యులు నిర్ధారించుకున్నారు. దీంతో అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు మత్స్యకార్మికులు సహకారంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకూ చంద్రయ్య ఆచూకీ తెలియలేదు.

మహిళా కండక్టర్ పుస్తెలతాడు అపహరణ



ఆలేరులో ప్రయాణికులను తనిఖీచేస్తున్న పోలీసులు

ఆలేరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ మహిళా కండక్టర్ బంగారు పుస్తెలతాడు అపహరణకు గురైంది. ఈ ఘటన యాదాద్రిభువనగిరి జిల్లా శుక్రవారం ఆలేరులో జరిగింది.ఎస్‌ఐ రజినికర్, కండక్టర్ ఉమామహేశ్వరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ డిపోకు చెందిన టీఎస్ 272 0028 నెంబరుగల ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్ ఉప్పల్‌కు సాయంత్రం బయలుదేరింది. కండక్టర్‌గా ఉమామహేశ్వరి విధులు నిర్వహిస్తోంది. బస్సు జనగామ నుంచి బయలుదేరి ఆలేరుకు చేరుకున్న అనంతరం ఆమె మెడలో పుస్తెలతాడు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. వెంటనే బస్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో నిలిపివేయించింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు బస్సులోని ప్రయాణికులను తనిఖీచేశారు. కానీ పుస్తెలతాడు దొరకలేదు. కండక్టర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పుస్తెలతాడు విలువ రూ.2.70లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ సంఘటనతో ఆర్టీసీ బస్ ఆలేరులో అరగంటకు పైగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

గుట్టలో కానిస్టేబుల్ బైక్ దగ్ధం

యాదగిరిగుట్ట రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట పట్టణంలో కానిస్టేబుల్ ద్విచక్రవాహనం శుక్రవారం దగ్ధమైంది. సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కానిస్టేబుల్ రమేష్ బీసీ కాలనిలో తన ఇంటి ముందు ఈ నెల 6న బైక్‌ను పార్కింగ్ చేసి ఇంట్లో నిద్రించాడు. ఉదయం తెల్లారేసరికి బైక్ దగ్ధమై కనిపించింది. దీంతో రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 5 అదే కాలనికి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తన బైక్‌ను ఇంటిఎదుట పార్కింగ్ చేయగా తెల్లారేసరికి వాహహనం చోరీకి గురైనట్లు తెలిసింది.

నల్లమలలో నీటితొట్లు, చెక్‌డ్యాంలు

● వేసవిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ముందస్తు చర్యలు

● కొత్తగా రెండు బోర్లు, నీటితొట్లు, చెక్‌డ్యాం నిర్మాణం

నల్లమల అడవుల్లో వన్యప్రాణులకు నీటిఎద్దడి తలెత్తకుండా వేసవికి ముందే అటవీ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. గతంలో ఏర్పాటుచేసిన చెక్‌డ్యాంలు, నీటితొట్లను సమయానుకూలంగా నింపడంతో పాటు మరో చెక్‌డ్యాం నిర్మాణాన్ని చేపడతున్నారు. దేవరకొండ డివిజన్‌లో వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నల్లమలలోని వన్యప్రాణులు, జంతువులు నీటితొట్ల వద్ద సేదతీరుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)



నల్లమలలో కొనసాగుతున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులు





నల్లమల పరిధిలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కింద చందంపేట మండలం కంబాలపల్లి రేంజ్‌లో అటవీ ప్రాంతం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, కర్నూలు జిల్లాలో 26,795 హెక్టార్లలో నల్లమల అటవీప్రాంతం విస్తరించి ఉంది. కంబాలపల్లి రేంజ్ పరిధిలో అటవీ, వన్యప్రాణులు, జంతువుల సంరక్షణకు అటవీ శాఖ ఇటీవల చర్యలు చేపట్టింది. నల్లమల అటవీప్రాంతంలో చిరుత పులులతో పాటు వన్యప్రాణుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అటవీ జంతువుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం రూ.450 కోట్లతో గతంలో అభివృద్ధి పనులను చేపట్టింది. అటవీ అభివృద్ధి, రోడ్లు, చెక్‌డ్యాంలతో పాటు 50కిపైగా సీసీ కెమెరాలు, వాచ్‌టవర్, బేస్‌క్యాంపులు అటవీ చుట్టూ ఇనుప కంచె ఏర్పాటుచేశారు. వేసవిలో వన్యప్రాణులు, జంతువుల దాహార్తి తీర్చుకునేందుకు నల్లమలలో 150కిపైగా నీటితొట్లు, 20వరకు చెక్‌డ్యాంలు ఉన్నాయి. కొత్తగా 50 నీటి తొట్లు, చెక్‌డ్యాం ఏర్పాటు చేస్తున్నారు. నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా చెక్‌డ్యాంలను, నీటితొట్లను నింపుతున్నారు. ఇటీవల అటవీ ప్రాంతంలో కొత్తగా రెండు బోర్లు వేసి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా చెక్‌డ్యాంలకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే అడవిలో 45కు పైగా చిరుత పులులు, ఎలుగుబండ్లు, రేస్‌కుక్కలు, మనుబోతులు, దుప్పులు, జింకలు, కొండెంగలు, నెమళ్లు, అడవిపందులు, కుందేళ్లు వేల సంఖ్యలో ఉన్నాయని, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు

కంబాలపల్లి అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఇటీవల రెండు బోర్లు వేశాం. బోర్ల నీటిని పైప్‌లైన్, ట్యాంకర్ల ద్వారా నీటి తొట్లు, కుంటలు నింపుతున్నాం. దీంతో అటవీ జంతువులు, వన్యప్రాణులు నీటితొట్ల వద్దకు వచ్చి నీరుతాగి సేదతీరుతున్నాయి. వన్య ప్రాణులకు, జంతువులకు తాగునీటి ఎద్దడి కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

భాస్కర్, కంబాలపల్లి రేంజ్ అటవీ శాఖ అధికారి

దొరకని పాన్‌బ్రోకర్, కొనసాగుతున్న దీక్షలు



మార్వాడీ దుకాణం ఎదుట రిలేదీక్షల్లో పాల్గొన్న బాధితులు(ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : స్థానికులకు కుచ్చుటోపి పెట్టి పరారైన యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు చెందిన పాన్‌బ్రోకర్ జితేందర్‌సింగ్ రాథోడ్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. జనవరి 26వ తేదీ నుంచి రాథోడ్ కనిపించకపోవడంతో అతడికి డబ్బులు ఇచ్చిన బాధితులు లబోదిబోమంటున్నారు. పాన్‌బోకర్ వెళ్లి 12 రోజులైనా అతడిని పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం చెందడంపై బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల మెతక వైఖరితోనే పట్టుబడటం లేదంటున్నారు. అతడిని పట్టుకొచ్చే వరకూ పట్టణంలోని మార్వాడీ దుకాణాలు తెరువవద్దని రాథోడ్‌కు చెందిన జైభవానీ దుకాణం ఎదుట బాధితులు ఆ రోజు రిలేదీక్షలు చేపట్టారు. వీరికి బీజేపీ, సీపీఐ మద్దతుగా నిలిచాయి. ఇదిలా ఉండగా స్థానిక పోలీసులు నిందితుడి స్వరాష్ట్రం రాజస్థాన్‌లోని ఆయన ఇంటికి వెళ్లి వెతికినా జాడ దొరకలేదంటున్నారు. దీంతో బాధితుల్లో నిరాశ ఎక్కువైంది. పాన్‌బ్రోకర్‌ను పట్టుకొస్తామన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హామీపై బాధితులు నమ్మకంతో ఉన్నారు. తమకు న్యాయం జరుగుతోందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.

లైంగిక వేధింపులకు యువతి బలి

మరుగుదొడ్డిలో ఉరి వేసుకుని బలవన్మరణం

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఘటన

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి):ఇంటి సమీపంలో ఉండే వ్యక్తి లైంగిక వేధింపులు తాళలేక ఓ యువతి(19) ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఓ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ లోకేష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి (19) ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటోంది. ఆమె నివసించే ఇంటికి సమీపంలో ఉన్న మద్దెల సతీష్ కొంతకాలంగా ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లైంగిక కోరిక తీర్చాలంటూ ఆ యువతిని వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయాన్ని తల్లి దండ్రులకు చెప్పటంతో వారు మందలించారు. అయినా వేధింపులు మానకపోవడంతో మానసికంగా ఇబ్బంది పడుతోంది. శుక్రవారం తల్లి దండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లగా యువతి ఇంట్లో ఒంటరిగా ఉంది. తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ముగించుకొని మధ్యాహ్న సమయంలో ఇంటికి చేరుకున్నారు. కుమార్తె కనిపించకపోవడంతో కంగారు పడ్డారు. మరుగుదొడ్డి తలుపు తెరిచి చూడగా విగతజీవిగా ఉరితాడుకు వేలాడుతుండటాన్ని చూసి చూసి బోరుమన్నారు. ఆత్మీయంగా పలకరిస్తూ అందరితో కలివిడిగా ఉండే యువతి ఆత్మహత్య ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుమార్తెను సతీష్ లైంగిక వేధించటంతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని, ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తుస్తున్నట్లు ఎస్‌ఐ లోకేష్‌కుమార్ తెలిపారు.

దేవరకొండ గిరిజన మహిళా

డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు

బీ ప్లస్‌ప్లస్ గ్రేడ్ కేటాయింపు

దేవరకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు నేషనల్ అసైన్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) గుర్తింపు లభించింది. నాణ్యత ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో బీప్లస్‌ప్లస్ గ్రేడును మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం హరిప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27, 28 తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించినట్లు ఆమె పేర్కొన్నారు. కళాశాల తరగతి గదులను, ప్రయోగశాలలను పరిశీలించడంతో పాటు కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైనట్లు వెల్లడించారు. విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను తిలకించి వెళ్లినట్లు పేర్కొన్నారు. న్యాక్ బృందం పర్యటన అనంతరం కళాశాలకు బీప్లస్‌ప్లస్ గ్రేడు మంజూరు కావడం ఆనందంగా ఉందని, అందుకుగాను కృషి చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, గురుకుల కళాశాలల రాష్ట్ర కార్యదర్శి సీతాలక్ష్మీ, రీజనల్ కోఆర్డినేటర్ బలరాం, అదనపు కార్యదర్శి మాధవిలకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అప్పుతీసుకొని బెదిరిస్తున్న వ్యక్తులపై ఫిర్యాదు

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు అప్పుగా తీసుకున్న నగదును చెల్లించకుండా బెదిరింపులకు దిగుతున్న కుటుంబసభ్యులపై ఓ బాధితుడు శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఎస్‌ఐ సైదిరెడ్డి, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా బోడుప్పల్ వెస్ట్ బాలాజీహిల్స్‌కాలనీకి చెందిన కొమ్ము జాన్‌వెస్లీ నుంచి మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడకు చెందిన జంపాల సాంబశివరావు, అంజమ్మ దంపతులు ఔషధ మందుల దుకాణం లావాదేవీల కోసం రూ.12లక్షలు అప్పుగా తీసుకున్నారు. అప్పుసొమ్ము చెల్లించాలని జాన్‌వెస్లీ కోరగా చంపుతానని సాంబశివరావు బెదిరిస్తున్నట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కాగా బాధితుడు ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నట్లు వన్‌టౌన్ ఎస్‌ఐ సైదిరెడ్డి తెలిపారు.

ఆటో బోల్తా : ఇరువురికి గాయాలు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ఆటోబోల్తా పడి ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన ఎనిమిది మంది కూలీలు గరిడేపల్లి మండల కేంద్రంలో ఓ ఇంటికి స్లాబు వేసేందుకు వెళ్లారు. తిరిగి వస్తుండగా నేరేడుచర్లలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వేముల రామయ్య, ఉప్పి మంగమ్మలకు గాయాలు కాగా స్థానికులు వారిని అంబులెన్స్‌లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బోల్తా పడ్డ ఆటోను పక్కకు తీసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఆటోలో ఉన్న మరో ఆరుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

బైక్‌లు ఢీ కొని..

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో ఎదురెదురుగా బైక్‌లు ఢీకొని ఇరువురికి గాయాలయ్యాయి. బాధితుల వివరాల ప్రకారం శుక్రవారం మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన ఎస్‌కే అబ్బాస్ తన బైక్‌పై ఆత్మకూరు(ఎం)కు వస్తుండగా, వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన దోమల లింగస్వామి ఆత్మకూరు(ఎం) నుంచి వేములకొండకు వెళ్తున్నాడు. సిద్దాపురం గ్రామశివారులో ఎదురెదురుగా వచ్చిన ఇరువురి బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికి తీవ్రగాయాలు కాగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ఝైనంపల్లి, తాటికోలు వాగుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకొని సీజ్ చేసినట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. ఇసుక రవాణాపై సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకొని నలుగురు డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పరిహారం చెల్లించకుండానే గ్రామం ఖాళీ ?

● ఆందోళనలో నర్సిరెడ్డిగూడెం భూనిర్వాసితులు
● 32 మందికి అందని ఇళ్ల పట్టాల పత్రాలు
● రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిపివేత
● పరిహారం ఇచ్చే వరకు గ్రామాన్ని వదలమంటున్న బాధితులు

మర్రిగూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తరతరాలుగా గ్రామాన్ని నమ్ముకొని జీవిస్తున్న మా బతుకులను చర్లగూడ రిజర్వాయర్ చిందరవందర చేస్తున్నదనినర్సిరెడ్డిగూడెం గ్రామ నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో నర్సిరెడ్డిగూడెం పూర్తిగా ముంపునకు గురైంది. ఈ రిజర్వాయర్ పనులు ప్రారంభించి పదేళ్లు కావొస్తున్న ఇంతవరకు ఆర్‌అండ్ ప్యాకేజీ, పునరావాసంకల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తాము సర్వం కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

289 మందికి గానూ 257 మందికే పునరావాసం

గ్రామంలో 289 మందిని పునరావాసం కల్పించేందుకు ఇరిగేషన్ అధికారులు అర్హులుగా గుర్తించారు. అయితే అందులో 257మందికి మాత్రమే పునరావాసం కోసం ఇళ్ల స్థలాల కోసం పట్టా పత్రాలను అందజేశారు. మిగిలిన 32 మందికి ఇంతవరకు పట్టా పత్రాలు అందజేయలేదని, అర్హులైన 18 మందికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రాలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు తప్పుడు లెక్కలు చేయడం వల్ల అర్హులైన తాము ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం కోల్పోయామని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారు. సొంతూరు లేకపోవడం పొరుగు ఊరులో గూడు లేకపోవడంతో మా పరిస్థితి వర్ణనాతీతంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీ చేయాలని నోటీసులు

అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా రెండు రోజుల క్రితం గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా, సెల్ ఇంటర్‌నెట్ కట్ చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రెండు రోజుల నుంచి గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు హెచ్చరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈనెల 10 వరకు గ్రామస్తులు ఖాళీ చేస్తే వారికి ప్రయాణ ఖర్చు రూ.30వేలు, 15వ తేదీలోపు ఖాళీ చేస్తే రూ.20 వేలు ఇప్పిస్తామని ఇరిగేషన్ అధి కారులు ప్రలోబ పెట్టినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికి మాకు న్యాయం చేసేంత వరకు ఖాళీ చేసేది లేదంటూ స్పష్టం చేస్తున్నారు


బిక్కుబిక్కు మంటూ కూర్చొన్న నర్సిరెడ్డిగూడెం ముంపు గ్రామ బాధితులు

ప్లాట్లు ఇచ్చే వరకు కదలం



బతకడానికి వలసపోయామని అధికారులు మమ్మల్ని గుర్తించలేదు. గ్రామంలో లేని వారీగా చేసి పరిహారం, పునరావాసం కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోయాం. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మేము గ్రామానికి చెందిన వారం కాదని అంటున్నారు. న్యాయం చేసేంత వరకు ఖాళీ చేసేది లేదు.

పెరుమాళ్ల మనోహర, బాధితురాలు

అర్హులందరికీ పరిహారం అందిస్తాం:

మే 21, 2021లోగా గ్రామంలో ఉన్నవారికి డీఎల్‌ఐఎం నంబర్లు పొందిన ముంపు బాధితులందరికీ ప్లాట్లు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందుతుంది. ప్రస్తుతం 289 మంది బాధితులను గుర్తించి అందులో 257మందిని పునరావాసం కోసం పట్టా ఇచ్చాం. ఇంకా 32మందికి ప్లాట్‌లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తాం గ్రామాన్ని ఖాళీ చేయమని ఎవరిని ఒత్తిడి చేయడం లేదు. ప్యాకేజీ వచ్చినవారు మాత్రమే ఇళ్లు ఖాళీ చేస్తున్నారు.

- రాములు నాయక్,ఇరిగేషన్ ఈఈ

సామాజిక నిబద్ధత కలిగిన సీఎం.. రేవంత్‌రెడ్డి

● మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయ నిబద్ధత కలిగిన సీఎం రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాగా పని చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలోనూ, బీసీ గణనలోనూ దేశంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి దాయకంగా ఉందని, ఆంధ్రా, తెలంగాణ మాదిగల తరుపున ప్రతేక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. 30 ఏళ్లుగా ఎస్సీల వర్గీకరణ కోసం గొప్ప ఉద్యమాన్ని నడిపిన మందకృష్ణకు ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి సత్కరించిందని, వచ్చే ఏడాదికి పద్మ భూషణ్ ఇచ్చి సత్కరించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు చెప్పారు. సామాజిక న్యాయం విషయంలో అయనకు ప్రత్యేక విజన్ ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన వర్గీకరణ బిల్లులో రెల్లి, గోసంగి, మాదరి, పాకీ, మాంగ్ లాంటి ఉపకులాలు కేటగిరీల కూర్పులో తేడాలు చోటు చేసుకున్నాయన్నారు. ఏ లో ఉండాల్సి కొన్ని ఉప కులాలు సీ లో ఉన్నాయని, సీలో ఉండాల్సినవి ఏలో చేర్చారని వీటిపై సమగ్రంగా చర్చించి వీలుంటే మార్చాలని అన్నారు. రాజకీయ పదవుల్లో ఎస్సీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా ఉండి సామాజికంగా ఉన్నతిని సాధించాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్‌కమిటీ సభ్యులు దైద సత్యం, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు బొజ్జ సత్యనారాయణ, నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య పాల్గొన్నారు.

కాకతీయుల కళాఖండాలను కాపాడుకోవాలి


కళాఖండాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు శివనాగిరెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యానికి గురైన కాకతీయుల కళా ఖండాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడపలో శివాలయం బయట కుడివైపున అద్భుతంగా రాతిపై చెక్కిన విగ్రహ పీఠాన్ని గుర్తించి దానిపై ఉన్న గరత్మంతుడి బొమ్మ ఆధారంగా ఆ పీఠం విష్ణుమూర్తి రూపాల్లో ఒకటైన చెన్నకేశవ స్వామికి చెందినదిగా నిర్ధారించారు. శివాలయ పున రుద్ధ రణలో భాగంగా విగ్రహ పీఠం ఆలయం బయట వదిలివేసినట్లు తెలుస్తోం దన్నారు 800 ఏళ్ల చరిత్రగల కళాఖండాన్ని ఆలయం లోపలికి తరలించి భద్ర ఏర్పాలని ఆలగడప గ్రామస్థులను కోరారు.

ఆలగడప టోల్‌గేట్ ప్రారంభం


టోల్‌గేట్‌ను ప్రారంభిస్తున్న ఐహెచ్‌ఎంసీఎల్ ఏజెన్సీ నిర్వాహకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి 167 పై ఆలగడప వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్‌ను శుక్రవారం ప్రారంభించారు. నేషనల్ హైవే ఇంజనీర్ తేజారెడ్డి లాంఛనంగా టోల్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐహెచ్‌ఎంసీఎల్ ఫాస్టాగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో టోల్‌గేట్ నిర్వహణ కొనసాగుతుందున్నారు. స్టేట్ హైవేలా కాకుండా 20 కి.మీ పరిధిలోని ప్రాంతాల వారు కమర్షియల్ వాహనాలకు పాస్‌ల కోసం నెలకు రూ.340 చెల్లించాల్సి ఉంటుందన్నారు. నాన్ కమర్షియల్ వాహనాలకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఆశ్వాక్, ఇబ్రహీం, ఆరీఫ్, రఫీ, అక్రం పాల్గొన్నారు. కాగా రోడ్డు పూర్తి కాకుండానే టోల్‌వసూలు చేయడం చట్టవిరుద్ధమని స్థానికులు ఆరోపిస్తున్నారు. 7 కిలో మీటర్ల దూరం కూడా లేని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలానికి పలు రకాల పనులపై తరుచుగా స్థానికులు వెళ్తుంటారని అందుకోసం నెలకు రూ.340 వసూలు చేయడం అన్యాయమని వాపోతున్నారు.

20 కిలోమీటర్లలోపు ఉచిత ప్రయాణం కల్పించాలి

● మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు


విలేకరులతో మాట్లాడుతున్న వేనేపల్లి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): టోల్ గేట్ వద్ద గతంలో మాదిరిగానే 20 కిలోమీటర్ల వరకు లోకల్ వారికి ఉచిత ప్రయాణం కల్పించాలని మట్టిమనిషి వేదిక కన్వీనర్ వేనేపల్లి పాండురంగారావు అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టోల్ గేట్ వద్ద గతంలో మాదిరిగానే 20 కిలోమీటర్ల వరకు లోకల్ వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెబుతూ వచ్చారని, ఇప్పుడు చార్జీలు వేస్తామని ప్రకటించారని మండిపడ్డారు. ప్రజలకు తెలిస్తే ఆగ్రహం వ్యక్తం చేస్తారనే ఆకస్మికంగా టోల్‌గేట్ ప్రారంభించినట్లు అనుమానం వ్యక్తం చేస్తు న్నా రు. ఇప్పటికైనా స్థానిక నేతలు పూనుకొని 20 కిలోమీటర్ల ఉచిత ప్రయాణానికి అనుమతించేలా చూడాలని కోరారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఆయన వెంట ఇంద్రకంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పెన్షనర్లకు ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలని జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల కార్యాలయంలో శుక్రవారం జేఏసీ నాయకులతో కలిసి మాటాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుని ఆ సర్వీసులో ఇన్‌కంట్యాక్స్ చెల్లించి రిటైర్ అయిన పరిహారంగా కొంత జీవనభృతిగ కొంత చెల్లిస్తారని అన్నారు. పెన్షన్ ఆదాయం కానప్పుడు ఆదాయ పన్ను ఎలా చెల్లించాలన్నారు. గౌరవ న్యాయస్థానాలు ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి పెన్షను ఆదాయం కింద పరిగణించ కూడదని ప్రభు త్వాలు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్డ్ ఉద్యోగులకు ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలని పత్రికా ముఖంగా కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో జేఏసీ నాయకులు ఆంజనేయులు, షఫీ, విజయ్‌కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తుమ్మల నారాయణ, నామిరెడ్డి దయాకర్‌రెడ్డి, సల్మాన్, ముత్తయ్య, రాజేశ్వర్‌రావు, రవిందర్, రాంబాబు పాల్గొన్నారు.

బుద్ధవనంలో త్రిపీఠక సద్ధమ్మ సజ్జయానా పఠనోత్సవం

● దక్షిణ భారతదేశంలో మొదటిసారీ సాగర్‌లో కార్యక్రమం
● పఠనోత్సవంలో పాల్గొన్న 115 మంది బౌద్ధ భిక్షువులు
● సంతోషంగా ఉంది : స్మితా సబర్వాల్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో బుద్ధవనంలో శుక్రవారం త్రిపీఠక సద్ధమ్మ సజ్జాయానా పఠనోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సికింద్రాబాద్‌కు చెందిన మహాబోధి బుద్ధ విహార మరియు అంతర్జాతీయ త్రిపీటక సంగయానా మండలి (లైఫ్ ఆఫ్ బుద్ధ ధమ్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్) ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ సహకారంతో త్రిపీటక సద్ధమ్మ సజ్జాయానా పఠనోత్సవాన్ని నిర్వహించారు. 8 దేశాలకు చెందిన 115 మంది బౌద్ధ భిక్షువులు బుద్ధవనం ప్రవేశద్వారం వద్ద ప్లాజా వద్దకు చేరుకోగా వారికి మహాబోధి బౌద్ధ విహార సీనియర్ బౌద్ధాచార్యులు ఆనంద బంతే, బుద్ధవనం అధికారులు తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారుల వాయిద్యాలు, నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఒగ్గు కళాకారుల వాయిద్యాలతో బుద్ధుని ప్రతిమను పల్లకిలో ఊరేగింపుగా అశక్షక చక్రం నుంచి మహాస్తూపం వరకు ధర్మయాత్ర నిర్వహించి తీసుకెళ్లారు. ఈ యాత్రలో భారతదేశానికి చెందిన 27 మంది బౌద్ధులతో పాటు దక్షిణాసియా దేశాలైన శ్రీలంక, కంబోడియా, వియత్నాం, థాయ్‌లాండ్‌లకు చెందిన నుంచి 88 మంది బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. అనంతరం మహాస్తూపం లోపల ఆనంద బంతే ఆధ్వర్యంలో త్రిపీటక పఠనోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితాసబర్వాల్ మాట్లాడుతూ బుద్ధవనంలో త్రిపీటక సద్ధమ్మ సజ్జయానా పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహించడానికి పర్యాటక శాఖ ఎల్లపుడు ముందుంటుందని పేర్కొన్నారు.


అశోకచక్రం నుంచి మహాస్తూపం వరకు బుద్ధుని ప్రతిమను తీసుకెళ్తున్న బౌద్ధ భిక్షువులు, బుద్ధవనం అధికారులు


బౌద్ధ భిక్షువులతో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితాసబర్వాల్

మా కుమార్తెను ఎవరూ కిడ్నాప్ చేయలేదు

● సీఐ భార్య కుంభం సంధ్య స్పష్టీకరణ
● సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు
● విచారణకు బండమీదిగూడెం వచ్చిన పోలీసులు



ఊట్కూరులో మాట్లాడుతున్న సంధ్య

శాలిగౌరారం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పోలీసులు ఇంటికి వచ్చి తమను వేధిస్తున్నారని తన భర్త సీఐ నరసింహ వరకట్నం కోసం వేధిస్తున్నాడని, మరో వివాహం చేసుకున్నాడని, ఉన్నత స్థాయి పోలీసులు, అధికారులు తమకు న్యాయం చేయాలని భార్య ఆవేదన. తమ కూతురు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మిస్సింగ్ అయినట్లు తన భర్త అబిడ్స్ సీఐ కుంభం నరసింహ కేసు పెట్టారని శుక్రవారం సాయంత్రం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామానికి చెందిన కప్పల నవ్య పేర్కొంది. సరూర్‌నగర్ పోలీసులు వచ్చి తమను అడగ్గా తమ కూతురిని పోలీసులకు చూపించాలని పోలీసులు ఫోటోలు వీడియోలు తీసుకున్నారని కప్పల సంధ్య శుక్రవారం తెలిపింది. వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామానికి చెందిన కప్పల సంధ్యకు అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామానికి చెందిన కుంభం నరసింహ సీఐతో 18 ఏప్రిల్ 2012 పెద్దలు కుదిరించిన వివాహం జరిగింది. ప్రస్తుతం కుంభం నరసింహ సీఐ ఆబిడ్స్‌లో పని చేస్తున్నారు. తరచూ వరకట్నం కోసం వేధింపులకు భర్త వేధిస్తున్నాడని సంధ్య తెలిపింది. కొన్ని నెలలుగా నా భర్త వరకట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తూ పిల్లలను దూరం చేస్తున్నాడని తెలిపింది. భార్యాభర్తల వ్యవహారంపై హైకోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. కుంభం నరసింహ సంధ్య దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నాడు. తన కుమార్తెను కిడ్నాప్ చేసిందని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారని సరూర్‌గర్ నుంచి పోలీసులు శుక్రవారం రాత్రి తమ ఇంటికి వచ్చి తమ పాపను పోలీసులకు చూపించడం జరిగిందని పోలీసుల పాపతో మాట్లాడాలని అంత రికార్డు చేసుకున్నప్పటికీ తమను పోలీసులు న్యాయం చేయకుండా ఉపయోగిస్తున్నారని సంధ్య ఆరోపించింది. గత కొన్ని సంవత్సరాలుగా అనేక వేధింపులకు గురి చేస్తున్న తన భర్త చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. తమ భర్త మరొక మహిళను వివాహం చేసుకొని తనను దూరం పెట్టాడని ఆమె ఆరోపించింది. ఉన్నత స్థాయి పోలీసు అధికారులు తమకు చేయాలని ఆమె కోరారు.

స్కేటింగ్ పోటీల్లో దొండపాడు విద్యార్థికి ద్వితీయ స్థానం


బహుమతి అందుకుంటున్న విద్యార్థి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని మధురైలో జరిగిన జాతీయస్థాయి స్కేంటింగ్ పోటీలలో చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామానికి చెందిన గండెల రాజా కుమారుడు వివేక్ ద్వితీయ స్థానాన్ని పొందాడు. మధురైలో గత వారం రోజుల్లోగా స్కైటింగ్ పోటీలు జరుగుతుండగా 400 మీటర్ల విభాగానికి గాను, ద్వితీయ బహుమతి, 800మీటర్లకు, తృతీయ బహుమతి. జాతీయ స్కైటింగ్ పోటీలలో అండర్ 10 విభాగంలో దొండపాడు గ్రామానికి చెందిన గండెల వివేక్ జాతీయ స్కేటింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు 30బహుమతులతో తెలంగాణ నాలుగో స్థానం నిలవగా, వ్యక్తిగత విభాగంలో వివేక్ రెండు బహుమతులను ఏర్పాటుచేసుకోగా.. దొండపాడు గ్రామానికి చెందిన రాజా, వృత్తి రీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామాలయంలో విధులు నిర్వహిస్తుండగా.. వివేక్‌హైదరాబాద్‌కు చెందిన రాజశేఖర్‌రెడ్డి వద్ద రెండు సంవత్సరాలుగా స్కైటింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారు. దీనితో ఐదవ తరగతిలోని రెండు జాతీయ బహుమతులు సాధించటంతో దాంతో వివేక్ స్వగ్రామమైన దొండపాడులో కుటుంబ సభ్యులు, బంధువులు, వివేక్‌ను అభినందించారు.

బోనస్‌కోసం నిరీక్షణ

(5వ పేజీ తరువాయి): లక్షా 81వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దానికి సంబంధించి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ప్రకారం రూ.59కోట్లు చెల్లించాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు రూ.31కోట్లు చెల్లించగా, ఇంకా రూ.28కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుంచి 74,392 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని 15, 879 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఆ ధాన్యానికి సంబంధించి బోనస్ డబ్బులు రూ.37.19కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది.

అయితే ప్రస్తుతానికి 7,769 మంది రైతులకు రూ.18.60కోట్లు చెల్లించగా, ఇంకా 8,110 మంది రైతులకు రూ.18.59కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో 1,171 మంది రైతుల నుంచి 4,657 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలుచేశారు. దీనికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.23కోట్లను చెల్లించగా రూ.2.63కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

బోనస్ డబ్బులు అందలేదు



ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి సంబంధించి ప్రకటించిన బోనస్ డబ్బులు అందలేదు. గడ్డిపల్లి ఐకేపీ కేంద్రంలో 68 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం విక్రయించా. ధాన్యానికి సంబంధించి మద్దతు ధర డబ్బులు చెల్లించారు. బోనస్ మాత్రం నెలలు గడుస్తున్నా అందించలేదు.

-గుగ్గిళ్ల ప్రేమ్‌కుమార్, దూపాడు, పెన్‌పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా

త్వరలో బోనస్ డబ్బులు అందింస్తాం

జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధరకు సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేశాం. కేవలం సన్నరకం ధాన్యం విక్రయించిన రైతులకు కొంతమందికి బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే కొంతమంది రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాం. మిగిలిన వారికి త్వరలో చెల్లిస్తాం.

-రాజేశ్వర్, డీఎస్‌వో, సూర్యాపేట

జోరుగా నామినేషన్లు


నామినేషన్ పత్రాలు అందిస్తున్న బీజేపీ అభ్యర్థి పులి నరోత్తమ్‌రెడ్డి

(5వ పేజీ తరువాయి)
పూలరవీందర్‌కు మద్దతుగా ఉపాధ్యాయులు, సంఘాల నేతలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో నల్లగొండలో సందడి కొనసాగింది. సోమవారం చివరిరోజు సైతం ఇదే ఒరవడి కొనసాగే అవకాశం ఉంది.

● **ఊపందుకున్న ప్రచారం**

నామినేషన్ల ఘట్టం కొలిక్కివస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభ్యర్థులు వారి తరపున ఓట్లు అభ్యర్థించే ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో, సాయంకాలాల్లో ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారి అభ్యర్థుల గుణగణాలు, గెలిస్తే చేసే పనులు, ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరిస్తూ మద్దతు అభ్యర్థిస్తున్నారు. జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో టీచర్ల ఇళ్ల వద్దకు వెళ్లి మరీ వారిని కలిసి ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రధాన సంఘాలన్నీ అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, ఈ దఫా స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో బరిలో నిలుస్తుండటంతో ఈ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. బీజేపీ మాత్రమే అధికారికంగా అభ్యర్థిని ప్రకటించగా, వామపక్ష ఉపాధ్యాయసంఘాలు సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మద్దతిస్తున్నాయి. బీఆర్‌ఎస్ ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వకుండా దూరంగా ఉంటున్నట్లు ప్రకటించగా, కాంగ్రెస్ ఎవరికి మద్దతు ఇస్తుందనే విషయంలో తర్జనభర్జన కొనసాగుతోంది.

లోడింగ్ చేయించాలి: లారీ ఓనర్లు


కుక్కడంలో ధర్నా చేస్తున్న లారీ ఓనర్లు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బయటి లారీలకు కాకుండా అసోసియేషన్‌కు సంబంధించిన లారీలకు లోడింగ్ కల్పించాలని స్థానిక లారీ ఓనర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు సుమారు 200 మంది లారీ ఓనర్లు శుక్రవారం మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ గోదాం వద్ద శాంతియుతంగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు లారీ ఓనర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పడి దాదాపు 40 సంవత్సరాలు కావస్తోందని, ఈ అసోసియేషన్‌లో దాదాపుగా వెయ్యి లారీలు ఉన్నాయని తాము అసోసియేషన్ పరిధిలో గల మిల్లర్స్, ఫర్టిలైజర్స్ తవుడు, ధాన్యం వ్యాపారులకు గాని ఎలాంటి ఆటంకం లేకుండా సమన్వయంతో సరుకలను రవాణా చేశామని అన్నారు. కుక్కడం గోదాం కూడా యూనియన్ పరిధిలో ఉందని కొన్ని సంవత్సరాలుగా అట్టి గోదాంలోని సరుకులను తాము వ్యాగిన్ల ద్వారా గోదాముల నుంచి ఎలాంటి ఆటంకం లేకుండా రవాణా చేశామని అన్నారు. 2019 సంవత్సరంలో కరోనా సమయంలో కూడా ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వారసత్వాలను రవాణా చేశామని, ప్రస్తుతం గోదాం వారు తమ లారీలను పెట్టకుండా దౌర్జన్యంగా బయటి లారీలు తక్కువ కిరాయిలకు పెడుతున్నారని, దీంతో తమ జీవనోపాధికి భంగం కలుగుతోందని వాపోయారు. ఏకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సింగాపురం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి సురేష్‌రెడ్డి, అనంతుల నాగరాజు, నవీన్‌కుమార్, రాంభద్రారెడ్డి, చాంద్‌పాషా, వెంకటేశ్వర్లు, మహబూబ్‌అలీ, శ్రీను, జానయ్య గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సోమవారం డయల్ యువర్ సైబర్ నేస్తం

నల్లగొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రతీ సోమవారం డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్రపవార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీవెన్స్‌డేలో భాగంగా సైబర్ క్రైంకు సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకోవడానికి ఇకపై ప్రతీ సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కారం కోసం ఫోన్ నెంబర్ 8712658079కు సంప్రదించాలని కోరారు.

అయోడిన్ లోపంతోనే థైరాయిడ్

కనగల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అయోడిన్ లోపిస్తే థైరాయిడ్ సోకే ప్రమాదం ఉందని ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఓఆర్‌డబ్ల్యూ బోటిక మధుకుమార్ అన్నారు. జీఎడవల్లి, కురంపల్లి, రేగట్ట హైస్కూళ్లలో శుక్రవారం విద్యార్థులకు అయోడిన్‌పై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యానికి సరైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లల మేధస్సు పెరిగేందుకు అయోడిన్ ఉప్పు సహకరిస్తుందన్నారు. జానపద కళాబృందం సభ్యులు తమ ఆటపాటలతో పౌష్టికాహార ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

కట్టంగూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కట్టంగూరులోని శివాంజనేయ దేవస్థానానికి ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ప్రహరి గోడ నిర్మాణానికి శుక్రవారం మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్, మార్కెట్ డైరెక్టర్ గుండు పరమేష్, నాయకులు నల్ల పాండరి, మిట్టపల్లి శివ, బుచ్చాల వెంకన్న, అంజన్‌కుమార్, గుండు శేఖర్, గట్టిగొర్ల సత్తయ్య, చెరుకు సైదులు, అయితగోని నర్సింహ్మా, కొంపల్లి యాదయ్య, కానుగు లింగయ్య, ఎరకల శ్రీను, శశి, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మాజీ జడ్పీటీసీలు

ఒక్క వాహనం మాత్రమే...

- ఇరుకు అండర్ పాసింగ్‌తో ఇబ్బందులు
- ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు
- మరో అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్

కట్టంగూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారినా కట్టంగూరువాసుల ఇబ్బందులు తీరడం లేదు. మండల కేంద్రంలో మరో అండర్ పాసింగ్ ఏర్పాటు చేస్తామని వివిధ పార్టీల నాయకులు ఎన్నికల్లో హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేద ని కట్టంగూరు ప్రజలు ఆరోపిస్తున్నారు. కట్టంగూరులో ఇరుకుగా ఉన్న అండర్ పాసింగ్‌ను పెద్దగా చేయాలని, అంతేకాక దాంతో పాటు ప్రజల సౌకర్యార్థం మరో అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో ఆందోళనలు చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు పేర్కొంటున్నారు. కట్టంగూరులో ఇరుకుగా ఉన్న అండర్ పాసింగ్‌లో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అండర్ పాసింగ్ గుండా పెద్దపెద్ద వాహనాలు వెళ్లలేని పరిస్థితి. దీంతో సుమారు పెద్ద వా హనాలు రెండు కిలోమీటర్లు వెళ్లి జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకోవాల్సిన రావాల్సి వస్తోంది. అదేవిధంగా ఈ అండర్ పాసిం గ్ గుండా రెండు కార్లు ఎదురెదురుగా వెళ్లలేని పరిస్థితి. మండలంలోని కలిమెర, మునుకుంట్ల, ఈదులూరు, పరడ, నారెగూడెం తదితర గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం నల్లగొండ హై దరాబాద్‌కు వెళ్లాలంటే కట్టంగూరులోని అండర్ పాసింగ్ గుండా వెళ్లాల్సి ఉంది. కిలో మీటరు దూరం ఉండటంతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది. అం త దూరం వెళ్లలేక కొంతమంది ప్రయాణికులు ప్రమాదమని తెలి సి కూడా జాతీయ రహదారిపై ఉన్న గ్రిల్స్‌ను దాటి వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కట్టంగూరులోని ఈదులూరు క్రాస్ రోడ్డు వద్ద అదనంగా మరో అండర్ పాసింగ్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మరో అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలి



కట్టంగూరులో ఏర్పాటు చేసిన ఇరుకు అండర్ పాసింగ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దీని నుంచి ఎదురెదురుగా రెండు కార్లు వస్తే వెళ్లలేని పరిస్థితి. అండర్ పాసింగ్ వద్దకు వచ్చేంత వరకు ఎదుటి వాహనం కనిపించడం లేదు. ఈ అండర్ పాసింగ్‌ను పెద్దగా చేయాలని, దీంతో పాటు అదనంగా మరో అండర్ పాసింగ్‌ను ఏర్పాటు చేయాలి.

● ఎరకల శ్రీను, కట్టంగూరు

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND



కట్టంగూరులో ఇరుకుగా ఉన్న అండర్ పాసింగ్

సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రస్తుతం అధికారికంగా ప్రకటించాలని ఆదివాసుల ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, సెలవుదినం ప్రకటించాలని ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రమావత్ శ్రీనివాస్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మర్రిగూడలో మాట్లాడారు. అట్టడుగులో ఉన్న బంజారా జీవనం సాగిస్తున్న బంజారాలను ఒక తాటిపై తెచ్చిన గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. అహింసా సిద్ధాంతానికి పునాది వేసి లంబాడీలకు తండాల రూపంలో స్థిర నివాసం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈ నెల 15న సంతు సేవాలాల్ జయంతిని గుర్తించి అధికారికంగా ప్రకటించాలని కోరారు. ఆయన వెంట రాజు నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్, పాపయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి

ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తానని టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండలో శుక్రవారం ఆయన నామినేషన్ దాఖలుచేశారు. ఈ సందర్భంగా ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత మూడు ఎన్నికల్లో పోటీచేసిన సంఘాలు, అభ్యర్థుల్లో ఒక్క చుక్కా రామయ్య మినహా మిగిలిన వారు అవే హామీలు, అవే సమస్యలపై కరపత్రాలు ఇచ్చారన్నారు. ఆ సంఘాలు, ఆ నేతల పనితీరెంటో రెండు పర్యాయాలుగా ఉపాధ్యాయులకు అవగతమైందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని, రాబోయే ఎన్నికల్లో తనని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉమాకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, నిరంజన్, బాలాజీనాయక్ సహా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివరాత్రికి బ్రహ్మంగారిగుట్టపై ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రాములు, శ్రీనివాసులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మంగారి గుట్టపై భక్తుల సౌకర్యార్థం అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి రాములు, ఉపాధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ పట్టణానికి తలమానికమైన బ్రహ్మంగారిగుట్టపై చారిత్రక త్రికూట ఆలయ మందిరాల్లో ఒకటైన కాశీవిశ్వేశ్వర స్వామి పేరున ఉన్న శివాలయంలో ఈ ఏడాది శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి రోజున విశేష అభిషేకాలు, కల్యాణం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులందరికీ అన్నివసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో కార్యదర్శి చింత హరిప్రసాద్ ,పులిపాటి దయాకర్, గుబ్బ శ్రీనివాస్, శివకుమార్,రమేష్, ఉంగరాల శ్రీధర్ సాగర్, రాంబాబు ,చిలుకూరు పరమాత్మ, సత్యనారాయణ పాల్గొన్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన దయ్యాల మల్లయ్యకు రూ.60,000లు, కొమ్ము సాయికుమార్‌కు రూ.41,000లు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు రాగా వాటిని లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ రేగట్టె రాజశేఖర్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, గడుసు శశిధర్‌రెడ్డి, రేగట్టె నవీన్‌రెడ్డి, మల్ల శంకర్, కూకుట్ల శ్రీకాంత్, గౌరేదేవి రాజు, గాదరి వెంకట్, వంటేపాక శేఖర్, భీంపాక శంకర్, వనం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బడ్జెట్‌లో వాటా ఏదీ?



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి ప్రభావతి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్‌లో మహిళలకు సరైన వాటా దక్కడం లేదని జిల్లా ఐద్వా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా హైదారాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. నల్లగొండ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం మహిళలకు ఉందన్నారు. అందుకోసం జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండ అనురాధ, జిల్లా సరోజం,బూతం అరుణ కుమారి, జంజీరాల ఉమారాణి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నాంపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన పులకారం యాదయ్య ప్రమాదానికి గురై కాలు విరిగి ఇంటి వద్ద ఉండి చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం గ్రామ మాజీ ఎంపీటీసీ కదారి శ్రీశైలం యాదవ్ బాధితుడు యాదయ్యను పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.10వేల నగదును అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మాడపు నర్సింహరావు, మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు, కసిరెడ్డి కృష్ణ, నేతాళ్ల యాదగిరి, పచ్చిపాల నరేష్, నేతాళ్ల నరేష్, కసిరెడ్డి మహేష్, చల్లమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి సహస్ర ఘటాభిషేకం

- శ్రీలక్ష్మీదేవికి సామూహిక కుంకుమార్చనలు
- 10వ తేదీన స్వామివారి కల్యాణోత్సవం



ఆలయంలో సహస్ర ఘటాభిషేకం పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలోని శ్రీదేవీ భూదేవ వీ సంహిత సాంగ సపరివార శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఉత్సవాలు ఘనంగా జరిగా యి. బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆచార్యత్వంలో వారి శిష్యులు మూర్తి, భాస్వంతశర్మ, మురళీశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు మహంకాళి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అర్చకస్వాములు సాయిశర్మ ఆలయంలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు స్వా మి వారికి నిత్యార్చనలు, జపహోమ అనుష్ఠాన పారాయణాలు, అవాహిత స్థాపిత దేవత పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైన శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆశీలను చేసి మంత్రోచ్ఛారణతో పాటు 1280 కలశాలతో సహస్ర ఘటాభిషేకాన్ని కన్నులపండువగా నిర్వహించారు. వేడుకలకు తిలకించేందుకు వీటీ కాలనీ ప్రజలతో పాటు ఇతర కాలనీలకు చెందిన మహిళలు, భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. సా యంత్రం 5 గంటలకు శ్రీలక్ష్మీ అమ్మవారికి సామూహికంగా కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా 300 మంది మహిళలు పాల్గొని భక్తితో అమ్మవారిని పూజించారు. అదే విధంగా శ్రీరాజ రాజేశ్వరి అమ్మవారికి అర్చన లు, హోమాలు చేశా రు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయమంతా సందడి చేసింది. రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజనమంత్రపుష్పం వంటి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు, వార్డు మాజీ కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, పారేపల్లి పురుషోత్తం, నూకల జయపాల్‌రెడ్డి, మేడం ప్రభాకర్ మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన పంచముఖ ఆంజనేయ స్వామివారికి పంచామృతాలు, నవరసాలతో అభిషేకాలు, పంచాయతన చంద్రమౌళీశ్వరస్వామికి అర్చనలు, 9వ తేదీన సరస్వతి సమారాధన, గాయత్రీ దేవికి అభిషేకాలు, సాయంత్రం గరుడ వాహనసేవ నిర్వహించనునట్లు తెలిపారు. 10 వ తేదీన శ్రీదేవి, భూదేవీ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం, పూర్ణాహుతి, అన్నసంతర్పణ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల య వ్యవస్థాపకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కేవీఎన్ నర్సింహమూర్తి, గిరిజ, గోపాలు, గోపాలకృష్ణమూర్తి, చల్లా లింగారెడ్డి, విజయ్, భారతి, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, అపర్ణ, నాగేశ్వర్‌రావు, నాగులపల్లి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు పాల్గొన్న చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



స్వామివారిని దర్శించుకుంటున్న కాలనీవాసులు, మహిళలు

యువత సత్ప్రవర్తన కలిగి ఉండాలి

తిప్పర్తి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): యువత సత్ప్రవర్తన కలిగి ఉండాలని శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. కొం డల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి పోలీస్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో యువతకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి ఎస్ఐ బి.సాయి ప్రశాంత్, సీఐ కొండల్‌రెడ్డి రెండు టీంలలో ఉండి కబడ్డీ ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత పోలీసులకు మధ్య స్నేహభావం పెంపొందాలని సూచించారు. ప్రధానంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అదే విధంగా యువతకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, సర్వారం, తిప్పర్తి గ్రామాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.



పోటీలో తలపడుతున్న సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులుముదిరాజ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 'సరస్ ఫెయిర్ 2025' పేరుతో మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన చేనేత హస్తకళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. వస్తువులు, ఆహార పదార్థాలను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని ఆయన ప్రజలను కోరారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ ప్రదర్శన, అమ్మకాలను ఏర్పాటు చేసినందుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే స్వాధీనం చేయాలి

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే స్వాధీనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం డి మాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల సాధన పోరాట కమిటీ జనరల్‌బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 2017లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లు లేని పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. వారు కిరాయి ఇళ్లల్లో ఉంటూ బాడుగ చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి వెంటనే ఇళ్లను అప్పగించాలని చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో లబ్ధిదారులతో కలిసి మేమే స్వాధీనం చేసుకుంటామన్నారు. సమావేశంలో నాయకులు రవీందర్, సత్తయ్య, పద్మ, సరోజ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ హాశం

మంచికంటి ట్రస్టు సేవలు అభినందనీయం

నాంపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మంచికంటి యాదగిరి ఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన సన్మానసభలో ఆయన మాట్లాడారు. చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన మంచికంటి యాదగిరి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.లక్షల విలువజేసే ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, కళాశాలకు అవసరమయ్యే సామగ్రిని ఆయన కళాశాలకు అందజేశారు.

మారుమూల ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు భవిష్యత్తు అందించాలనే ట్రస్టు లక్ష్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మంచికంటి వెంకటరమణ, అధ్యాపకులు వెంకన్న పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్ జయంతి వేడుకలు



రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబేడ్కర్ జయంతి ని శుక్రవారం స్థానిక అంబేడ్కర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కరన్ జయరాజు, చైర్మన్ కత్తుల జగన్ కుమార్, చైర్మన్ కత్తుల తులసీదాస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, మాదిగ సంఘాల జేఏసీ పట్టణ అధ్యక్షుడు నాగుల నరసింహ బుర్రి స్వా మి, కత్తుల సన్నీ, ఇరిగి ప్రసాద్, బొజ్జ రాబర్ట్, పెరిక హరిప్రసాద్, చిట్టి, మాతంగి లింగస్వామి, కందుల అంజయ్య, తక్కలపల్లి సంజీవ పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నీటిని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి గ్రామాల్లో మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికీ సరఫరా అవుతున్న నీటిని శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ప్రారంభమవుతున్నందున ప్రజలు నీటిని వృథా చేయకుండా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఏ ఒక్కరూ కూడా నీటిని వృథా చేస్తే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రిడ్ ఏఈ వెంకట్, పంచాయతీ కార్యదర్శి అనూష, శ్రవణ్ ఉన్నారు.

గీతామందిరంలో లక్ష పుష్పార్చన



గీతామందిరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్ప, మహిళలు

నకిరేకల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నకిరేకల్ గీతామందిరంలో 27వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం 2వ రోజు శ్రీ కృష్ణ పరమాత్ముడికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. మందిరంలో భగవద్గీత పారాయణం జరిగింది. కార్యక్రమంలో శివానందస్వామి, దయానందస్వామి, ఎమ్మెల్యే సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, గీతామందిరం అధ్యక్షుడు పబ్బతి వెంకన్న, సోమ గీత, మంచుకొండ సోమయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, వీర్లపాటి జానయ్య, బచ్చు హనుమంతు, కూరెళ్ల వెంకన్న, సోమ సక్కుబాయి పాల్గొన్నారు.

యువత చైతన్యంతోనే డ్రగ్స్ నివారణ


చిట్యాల, ఫిబ్రవరి7, (ఆంధ్రజ్యోతి): యువతలో చైతన్యం వస్తేనే డ్రగ్స్‌ను రూపుమాపవచ్చని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సే నో టు డ్రగ్స్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ సమాజానికి ముప్పుగా పరిణమించాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, జిట్ట సురేష్, నాయకులు జిట్ట దినేష్, వెంకన్న, సాయి, గోపి, భరత్, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తుందని ఆ సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ, స్ఫూర్తి జూనియర్ కాలేజీల్లో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారాయన్నారు. ఉపకారవేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఎన్నికలకు ముందు విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి కనీసం విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈనెల 19,20వ తేదీల్లో నల్లగొండలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మహేశ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ మీద పడి యువకుడి మృతి

నాంపల్లి, ఫిబ్రవరి7, (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద పడి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని దామెర గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పుదరి రాములు కుమారుడు పుదరి శ్రీకాంత్ డిగ్రీ పూర్తి చేసి వ్యవసాయ పనులు చేస్తున్నాడు. శుక్రవారం పక్క గ్రామం లింగోటం గ్రామానికి చెందిన రైతు తన పత్తి బస్తాలను తమ ట్రాక్టర్‌పై పత్తి బస్తాలను వేసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు శ్రీకాంత్ మీద ట్రాక్టర్ పడి మృతి చెందాడు. అదే ట్రాక్టర్‌లో మృతదేహాన్ని వేసుకొని వేరే ప్రాంతంలో ట్రాక్టర్ వదిలి పరారయ్యాడు. మృతుడి కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని పోలీసులని వేడుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	230
సూర్యాపేట	రూ.131	182	212
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.0 । కనిష్ఠం 19.2



నామినేషన్ దాఖలుచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

జోరుగా నామినేషన్లు

» ఒక్కరోజే 13 మంది దాఖలు » నామినేషన్ దాఖలుచేసిన ప్రధాన అభ్యర్థులు » మిగిలింది ఒక్కరోజే

నల్లగొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో పోటీచేసేందుకు అభ్యర్థుల నామినేషన్లు ఊపందుకున్నాయి. నల్లగొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్ల సందర్భంగా శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. శుభ ముహూర్తం కావడంతో పాటు, నామినేషన్ల దాఖలుకు సోమవారం వరకే గడువు ఉండడంతో శుక్రవారం ప్రధాన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన సంఘాల నేతలు నామినేషన్ల దాఖలుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో రావడంతో నల్లగొండ పట్టణంలో ఎక్కడచూసినా సందడి కొనసాగింది. శుక్రవారం ఒక్కరోజే 13 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, ఇప్పటివరకు మొత్తం 19మంది నామినేషన్లు దాఖలు చేశారు.

● **ప్రధాన అభ్యర్థుల నామినేషన్లు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపడుతున్న ప్రధాన అభ్యర్థులు సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పులి సరోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ శుక్రవారమే మద్దతుదారులతో కలిసి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు రిటైర్డ్ డీఈవో యేలే చంద్రమోహన్, ఎస్.సుందర్‌రాజు, దామెర బాబూరావు, తలకోల పురుషోత్తమ్‌రెడ్డి, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చలిక చంద్రశేఖర్, కంటె సాయన్న, జంగిటి కైలాసం శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు.

● **గడువు సమీపిస్తుండడంతో నామినేషన్ల ఊపు**

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల దాఖలుకు సోమవారంతో గడువు ముగుస్తుంది. శని, ఆదివారం వరుసగా సెలవులు ఉండడంతో శుక్రవారమే శుభ ముహూర్తం ఉండడంతో కీలకమైన అభ్యర్థులంతా ఈ రోజే నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన అభ్యర్థులు వారికి మద్దతు ఇచ్చే కీలక సంఘాల నేతలతో కలిసి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన నర్సిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి నరోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ

మిగతా 7వ పేజీలో...

నామినేషన్ కౌంటర్ 5వ రోజు

తేదీ	దాఖలైన నామినేషన్లు
3న	1
4న	0
5న	2
6న	3
7న	13
మొత్తం	19



నామినేషన్ దాఖలు చేస్తున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



బోనస్ కోసం నిరీక్షణ

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.49.60కోట్ల పెండింగ్

ఆరుగాలం కష్టించి సన్నరకం ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తామని హామీ ఇచ్చింది. సన్నరకం ధాన్యాన్ని రైతులు మిల్లుల్లో విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించింది. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2320తోపాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపింది. దీంతో రైతులు వానాకాలం సీజన్‌లో సన్నరకాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. దానికి సంబంధించి ప్రభుత్వం నుంచి మద్దతు ధరకు సంబంధించిన డబ్బులు రైతులకు అందించారు. కానీ నేటికీ చాలామంది రైతులకు బోనస్ డబ్బులు మాత్రం అందించలేదు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్))

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కొంతమంది రైతులు దొడ్డురకం, సన్నరకం ధాన్యం విక్రయించారు. ప్రభుత్వం జిల్లాలో వానాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆ కేంద్రాల్లో విక్రయించే ధాన్యానికి మద్దతు ధర కల్పించింది. మద్దతు ధరకోసం కొంతమంది రైతులు మార్కెట్, మిల్లులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్నరకం ధాన్యానికి మాత్రం మద్దతు ధరతోపాటు అదనంగా బోనస్ ప్రకటించారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావాల్సి ఉంది. రోజులు గడుస్తున్నా జిల్లాలో ఇంకా కొంతమందికి బోనస్ డబ్బులు చేతికిరాలేదు. ఖరీఫ్ ముగిసి యాసంగి ప్రారంభమై నెలలు గడుస్తున్నా బోనస్ కోసం నిరీక్షిస్తున్నారు.

రైతులకు అందని బోనస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం విక్రయించిన రైతులందరికీ మద్దతు ధరకు సంబంధించిన డబ్బులు విడతల వారీగా అందాయి. కానీ బోనస్ డబ్బులు అందలేదు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా 316 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వానాకాలం సీజన్‌లో దొడ్డురకం, సన్నరకం కలిపి మొత్తం 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే...

మిగతా 7వపేజీలో

ఉమ్మడి జిల్లాలో 1.97లక్షల మెట్రిక్ టన్నులు



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన సన్నరకం ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర డబ్బులు విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతుల నుండి 1.97లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలుచేశారు. దానికి బోనస్ రూపంలో ప్రభుత్వం రూ.122కోట్లు చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతానికి రూ.72.85కోట్లు చెల్లించగా ఇంకా రూ.49.60కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

● **పాతగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం**



పాతగుట్టలో పుణ్యాహవాచన జలంతో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు ●6లో..

మాతా శిశుమరణాలు తగ్గించాలి

● **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని సవాల్‌గా తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. సాంకేతికత ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాల్లో మనిషి ముందుకెళ్తున్నా అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ ప్రసవానంతరం మాతా శిశు మరణాలు సంభవించడం బాధాకరమన్నారు. ఇకపై జిల్లాలో ఇలాంటి మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలన్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో మాతా శిశు మరణాలు సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేయాలన్నారు. రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో వీటి సంఖ్య తగ్గిందని, అందుకు అభినందనీయమన్నారు. ముమ్ముందు మాతా శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. అందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. అంతేగాక బాలింతలు సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. గర్భం దాల్చిన మహిళల ఇంటింటికి ఆశా కార్యకర్తలు వెళ్లి వారికి ఆరోగ్యపర సలహాలు, సూచనలు అందించాలన్నారు. అవసరమైతే వైద్యాధికారులు గర్భిణులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. ప్రసవం కష్టమయ్యే కేసులు, కవల పిల్లలు, హైరిస్క్ కేసులను మాత్రమే జీజీహెచ్, ఏరియా ఆసుపత్రులకు పంపించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎమ్మెల్సీ ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్



శిక్షణలో మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నిక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పీవో, ఏపీవో, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికను సమర్థంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రదర్శించడం, ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాలపై పీవోలకు పట్టుండాలన్నారు. బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్‌కు ముందు వాటిని ఏజెంట్ల సమక్షంలో తెరిచి చూపించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలపై పీవో, ఏపీవోలకు అవగాహన ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటర్లు ప్రాధాన్య క్రమంలో ఓటు వేస్తారని, అందుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వినియోగించాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఎన్నికలో ఫాం-16 అత్యంత కీలకమని, బ్యాలెట్ పేపర్ విషయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. వినియోగించిన బ్యాలెట్ల సీరియల్ నంబర్లను నమోదుచేసుకొని సమర్పించాలన్నారు. పీవో డైరీ అత్యంత కీలకమని, నిబంధనల ప్రకారం దీన్ని పూరించాలన్నారు. స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్లపై అవగాహన ఉండాలని, మరోసారి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఎన్నిక నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, ఎల్డీఎం శ్రామిక్, ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజురెడ్డి, తదితరులు ఉన్నారు.

సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, సెలవు దినాన్ని ప్రకటించాలని ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమావత్ శ్రీనివాస్‌నాయక్ కోరారు. శుక్రవారం మర్రిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, అట్టడుగులో ఉన్న బంజారా జీవనం సాగిస్తున్న వారిని ఏకతాటిపై తెచ్చిన గురువు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. అహింసా సిద్ధాంతానికి పునాది వేసి లంబాడాలకు తండాల రూపంలో స్థిర నివాసం ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 15న సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఆయన వెంట రాజునాయక్, రమేష్‌నాయక్, రవినాయక్, పాపయ్య, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

చెర్వుగట్టు రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండంలోని నిప్పు కణికలపై భక్తులు, శివసత్తులు నడిచేందుకు పోటీపడ్డారు. ●6లో..

త్రిపీఠిక సద్ధమ్మ సజ్ఝాయానా పఠనోత్సవం



మహాస్తూపం లోపల బుద్ధుడి ప్రతిమ వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్మితా సబర్వాల్ ●7లో..

ప్రశ్నించే గొంతుకను చట్ట సభలకు పంపాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న యుటీఎఫ్ నాయకులు

నల్లగొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకను మండలికి పంపాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణ కోసం పేద ప్రజలకు సమానమైన నాణ్యమైన విద్యను అందించేందుకు శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన కీలకపాత్ర పోషించే అవకాశం కల్పించాలన్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠికి నామినేషన్ల పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గురుకుల ఉపాధ్యాయుల సంఘం చైర్మన్ మామిడి నారాయణ, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్, నాయకులు ఎ.వెంకట్, తిరుపతి, బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, నర్రా శేఖర్‌రెడ్డి, వడ్త్యా రాజు, ఎడ్ల సైదులు, నలపరాజు వెంకన్న, అరుణ, రమాదేవి, పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణమే ఆర్‌పీఎఫ్ లక్ష్యం



సురక్షా సమ్మేళనలో మాట్లాడుతున్న ఆర్‌పీఎఫ్ డీఐజీ మహ్మద్ శాదన్ జెబ్ ఖాన్

ఆర్‌పీఎఫ్ డీఐజీ మహ్మద్ శాదన్ జెబ్ ఖాన్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సురక్షితంగా గమ్యానికి చేర్చడమే ఆర్‌పీఎఫ్ లక్ష్యమని ఆర్‌పీఎఫ్ డీఐజీ (చీఫ్ సెక్యూరిటీ కమిషనర్) మమ్మద్ శాదాన్ జెబ్ ఖాన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఆర్‌పీఎఫ్ స్టేషన్‌ను ఆయన తనిఖీచేసి ప్రయాణికుల ప్రాంగణం, వారికి అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, రైల్వే స్టేషన్‌లో మొక్క నాటారు. అంతకు ముందు ఆర్‌పీఎఫ్ డీఐజీని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కలిశారు. ఈ సందర్భంగా రైల్వే భద్రతపై పలు విషయాలు చర్చించారు. శాదాన్ జెబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రయాణికుల క్షేమమే తమకు ముఖ్యమన్నారు. రైళ్లలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం గస్తీ నిర్వహిస్తామన్నారు. ప్రయాణికులు ఏమైనా ఇబ్బందులకు గురైతే హెల్ప్ లైన్ నంబర్ 139కు ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే వారికి సహాయం అందజేస్తామన్నారు. అనంతరం నల్లగొండ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన సురక్షా సమ్మేళన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఆయన వెంట అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ శైలేష్‌కుమార్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేందర్‌గౌడ్, ఉన్నారు.

రేపటి నుంచి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం తృతీయ వార్షికోత్సవం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల వేంకటేశ్వరనగర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవాలు ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీన ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని మారమ్మ యూత్ సభ్యుడు రమావత్ దామోదర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ జయంతిని సెలవు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో మారమ్మ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రాష్ట్రంలో కోళ్లకు సోకుతున్న వైరస్ వల్ల అధిక మొత్తంలో కోళ్ల మృతి చెందుతున్నందున మండలంలోని పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆర్.వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు కోళ్ల ఫారాలను ఆయన సందర్శించి మాట్లాడారు. పౌల్ట్రీ రైతులు అనారోగ్యంగా ఉన్న కోళ్లను గుర్తించి వాటికి తగిన చికిత్స అందించాలన్నారు. చనిపోయిన కోళ్ల నుంచి ఆరోగ్యకరమైన కోళ్లకు రోగాలకు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చనిపోయిన కోళ్లను ఎట్టి పరిస్థితుల్లో కుంటలు, కాల్వలు, బహిరంగ ప్రదేశాల్లో పడవేయకూడదన్నారు. కోళ్ల ఫారంలలో పనిచేసే సిబ్బంది, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కోళ్ల మృతి చెందితే ఆ సమాచారాన్ని మండల పశువైద్యాధికారులకు తెలియజేయాలని అన్నారు.

అమీర్ అలీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

హాలియా, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్‌అలీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని ఉపాధ్యాయుడు షరీఫ్ అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులకు, వృద్ధులకు ఫౌండేషన్ సభ్యులు మిత్రులు, శ్రేయోభిలాషులు సహకారంతో శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేశారు. కార్యక్రమంలో ఏడుకొండలు, గౌస్‌బాబా, కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భూమంతర్

- విలువైన భూములు అన్యాక్రాంతం
- డివిజన్‌లో కోట్లాది రూపాయల విలువజేసే ప్రభుత్వ భూములు కబ్జా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా భూకబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయి. దేవరకొండ డివిజన్‌లో కోట్లాది రూపాయలు విలువ జేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ప్రభుత్వ వక్ఫ్‌బోర్డు భూములను భూ ఆక్రమణదారులు ఆక్రమించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్, లోకాయుక్తకు ప్రజలు ఫిర్యాదు చేసినా భూ ఆక్రమణలు ఆగడం లేదు. భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో దేవరకొండ డివిజన్‌లో కోట్లాది రూపాయల విలువజేసే ప్రభుత్వ భూములపై ఆక్రమణదారులు కన్నేసి ఆక్రమించుకుంటున్నారు. దేవరకొండ పట్టణంలో ఎకరా రూ.కోటి రూపాయల విలువ చేస్తుండగా, మిగతా ప్రాంతాల్లో రూ. 50లక్షల పైగా ధర పలుకుతోంది.

దేవరకొండ పట్టణంలో..

దేవరకొండ పట్టణంలోని సర్వే నెంబర్ 753, 756లలో వక్ఫ్ బోర్డు, 750 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి మొత్తం 30 ఎకరాల వరకు విస్తరించి ఉంది. 2014 కంటే ముందు నుంచే ప్రభుత్వ, వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతమవుతూనే ఉన్నాయి. కరోనా లాక్‌డౌన్ సమయంలో అధికంగా వక్ఫ్ బోర్డు భూముల్లో అప్పటి అధికార పార్టీ నాయకులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. వారి ఆదేశాల మేరకు మునిసిపల్, రెవెన్యూ అధికారులు 295 మందికి నోటీసులు అందజేసి చేతులు దులుపుకున్నారు. మునిసిపల్, రెవెన్యూశాఖల సమన్వయం లేకపోవడం, అధికార పార్టీ అండదండలతో భూకబ్జాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. దీంతో అధికారులు కబ్జాలపై పత్రికల్లో వార్తలు, కథనాలు వచ్చినప్పుడు మొక్కుబడిగా నోటీసులు జారీ చేస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతలపహాడ్‌లో 202 సర్వే నెంబర్‌లో 290 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉండగా అందులో 30 ఎకరాలకుపైగా అన్యాక్రాంతమైంది. డిండి మండల కేంద్రంలో నీటిపారుదల శాఖకు చెందిన 400ఎకరాలకు పైగా భూ ములు ఉన్నాయి. 50 ఎకరాలకుపైగా భూములు కబ్జాకు గురైంది. భూముల విలువ పెరగడంతో భూఆక్రమణదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కట్టడాలు చేపడుతున్నారు. దేవరకొండ మండలం కాచారంలో గత ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమిని కేటాయించింది. కానీ నిధులు మంజూరుకాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. కేటాయించిన ప్రభుత్వ భూమి 20 ఎకరాలకుపైగా ఆక్రమణకు గురైనట్లు గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతుండడంతో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములపై దృష్టి సారించి అధికారుల అండదండలతో భూకబ్జాలకు పాల్పడుతున్నారు.


కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతలపహాడ్‌లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

కాంగ్రెస్ హయాంలోనూ ఆగని భూఆక్రమణలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. పట్టణంలోని 750 సర్వే నెంబర్‌తో పాటు కాచారం, కోల్‌ముంతలపహాడ్, డిండి మండలకేంద్రంలోని భూముల్లో అక్రమ కట్టడాలు, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. అధికారులు భూకబ్జాదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పరిరక్షించాలని దేవరకొండకు చెందిన వంశీమోహన్, వస్కుల సుధాకర్, వెంకటేష్ లోకాయుక్తకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

విచారణ చేసి చర్యలు చేపడుతాం



ప్రభుత్వ భూములను ఇప్పటికే గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభు త్వ భూములను ఆక్రమించుకుంటే విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూములను పూర్తిస్థాయిలో గుర్తించే పనిలో ఉన్నాం. భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం.

● రమణారెడ్డి, ఆర్డీవో, దేవరకొండ

టీడీపీని బలోపేతం చేయాలి

చింతపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): టీడీపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ పి.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ నేతృత్వంలో తెలంగాణలో టీడీపీ సభ్యత్వ నమోదు రెండు లక్షల వరకు చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దోటి సంతోష్, సాలయ్య, మల్లయ్య, రెడ్డగోని పెద్దయ్య పాల్గొన్నారు.

పద్మశాలీలు ఏకమవ్వాలి

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి పద్మశాలీలంతా ఏకమవ్వాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లలమర్రి రవికుమార్ అన్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, యువతను ప్రోత్సహించే విధంగా వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. అనంతరం సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిరందాసు వేణుగోపాల్, ఈశ్వరాచారి, పట్టాభిరాములు, సత్యనారాయణ, మురళి, రాములు రమేష్, ప్రకాష్, సత్య తదితరులు పాల్గొన్నారు.

మాలలను మోసం చేసిన ప్రభుత్వం


దేవరకొండలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను మోసం చేసిందని మాలమహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఏకపక్ష నిర్ణయమని, పార్లమెంట్ ద్వారా జరిగే వర్గీకరణ అసెంబ్లీ ద్వారా చేయడం ఒక కుట్ర అని అన్నారు. మోదీ, చంద్రబాబుల మెప్పు కోసం దళితులని విభజిస్తున్నారని ఆయన ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా వర్గీకరణ జరిగిందని, మాలలు ఐక్యంగా న్యాయ పోరాటాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ యేకుల రాజరావు, మాలమహానాడు ఉపాధ్యక్షుడు చెన్నయ్య, శీమల పర్వతాలు, మల్లేష్, ఆంజనేయులు, ప్రసన్నకుమార్, అంజిబాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి


లబ్ధిదారులకు పనిముట్లు అందజేస్తున్న శ్యాం, హన్మంతరెడ్డి, చారి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీవైఎస్ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యాం అన్నారు. పట్టణంలోని హనుమాన్‌పేటలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులతో కలిసి లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ పథకాన్ని అమలులోకి తెచ్చారన్నారు. 18 కులాల వారికి లబ్ధి చేకూరేలా రూపొందించిన ఈ పథకం 2028వరకూ కొనసాగుతుందని, కులవృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గడగోజు చంద్రశేఖర్, మధుచారి, మల్లిఖార్జునాచారి, రామాచారి, సాంబశివరావు, సుబ్బారావు, రామారావు హరిబాబు పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన


పూసలపాడులో సాగు చేసిన వరిపొలాన్ని పరిశీలిస్తున్న ఏవో శివరామ్‌కుమార్

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూసలపాడు, కన్నెకల్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరిపంటను ఏవో ఎం.శివరామ్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాసంగిలో వరి సాగు చేసిన కొన్ని పంట పొలాలను ముందస్తుగానే పొట్టదశకు చేరుకుంటున్నాయనే విషయంపై పొలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విషయంపై కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనలను అనుసరించి రైతులు యాసంగిలో స్వల్పకాలిక రకాలను ఎంచుకొని 20-25 రోజుల్లో నాట్లు వేయాలని అన్నారు. యాసంగిలో వరి నారు పోయడానికి నవంబరు 15 నుంచి డిసెంబరు 20 వరకు అనుకూలమని, సిఫారసు చేసిన సమయం కన్నా ముందుగా నారుపోయడం వల్ల పిలక దశలో చలి తీవ్రత కారణంగా పైరు సరిగా ఎదగక తల్లి కర్ర ముందుగా ఈనుతుందన్నారు. తల్లి కర్ర ముందుగా ఈనడాన్ని గమనిస్తే బూస్టర్ డోస్‌గా ఎకరానికి 30- 36 కిలోల చొప్పున యూరియాను వేసుకోవాలని, ఒకవేళ రైతులు రెండో దఫా యూరియాను వేస్తే వెంటనే 2, 3దఫాల్లో యూరియా కలిపి వేసుకోవాలని సూచించారు. జింక్ లోపం ఉంటే రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో కలిపి పది రోజుల్లో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు గోపాల్, శిరీష, పార్వతి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

దేవరకొండ, చింతపల్లి, గుర్రంపోడు, త్రిపురారం, దామరచర్ల, వేములపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, చింతపల్లి మండల కేంద్రంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాకారులకు పోలీస్‌శాఖ సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. యువత క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పోలీస్‌శాఖ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తె లిపారు. కార్యక్రమంలో దేవరకొండ సీఐ నర్సింహులు, హెచ్‌ఎం శ్రీనివా స్, ఎస్‌ఐ రమేష్, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

● చింతపల్లిలో గెలుపొందిన వారికి ప్రణవ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బూరుగు రవి బహుమతులు అందించారు. కార్యక్రమంలో నాంపల్లి సీఐ నవీన్‌కుమార్, తహసీల్దార్ రమాకాంత్‌శర్మ, ఎంఈవో అంజయ్య, ఎస్‌ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

● గుర్రంపోడులో కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి కొండమల్లేపల్లి సీఐ ధనుంజయగౌడ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. మొదటి బహుమతి పొందిన కొప్పోలు, రెండవ బహుమతి చేపూరు, మూడవ బహుమతి పొందిన మోడల్ స్కూల్ జట్లు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో గుర్రంపోడు ఎస్‌ఐ పసుపులేటి మధు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి, పీఈటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


చింతపల్లిలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ మౌనిక

● త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. విజేతలకు సీఐ జనార్దన్‌గౌడ్ బహుమతులు అందజేశారు. ప్రతీ క్రీడాకారుడు క్రమశిక్షణతో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందిచుకోవాలని సూచించారు. ప్రథమ బహుమతి త్రిపురారం, ద్వితీయ తెలంగాణ మోడల్ స్కూల్, కంపాసాగర్, తృతీయ బహుమతి మాటూర్ జట్లు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌ఐ వై.ప్రసాద్, ఎంఈవో రమావత్ రవినాయక్, హెచ్‌ఎం చల్లా రవికుమార్, పీఈటీలు మజ్జిగపు కరుణాకర్‌రెడ్డి, ఏడుకొండలు, లలిత, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణుకుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● దామరచర్ల మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో కబడ్డీ పోటీలను హెడ్‌కానిస్టేబుల్ నాగిరెడ్డి ప్రారంభించారు. పోలీసులకు యువత కు మధ్య స్నేహభావం పెంపొందించాలని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు భాస్కర్, ఖయ్యూం, కోటయ్య, సతీష్, కార్తీక్, సైదులు, గోపాలకృష్ణ, హోంగార్డులు చంద్రశేఖర్, రషీద్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

● చింతపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలను ఎస్‌ఐ యాదయ్య ప్రారంభించి మాట్లాడారు. సమాజంలోని యువత దేశానికి ఆదర్శంగా ఎదగాలని సూచించారు.

● వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రథమ బహుమతి మొల్కపట్నం, ద్వితీయ బహుమతి ఆమనగల్లు, తృతీయ బహుమతి పాములపాడు యువకులు గెలుపొందినట్లు ఎస్‌ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులతో పాటు షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు వెంకట్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుమన్, ఏఈవో నితిన్, ఏఎస్‌ఐ నరసింహారావు, హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్, నగేష్, గంజి శ్రీను పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు అండగా నిలిచిన రమాబాయి

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): రమాబాయి అంబేడ్కర్ ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ అంబేడ్కర్‌కు అండగా నిలిచిందన్నారు. దేవరకొండలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి అనంతరం రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రమాబాయి అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర ఆంజనేయులు, చొల్లేటి భాస్కరచారి, పొట్ట మురళి, టైగర్ జీవా, రమేష్, యేసయ్య, మాతంగి శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.


రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

విద్యార్థుల సమస్యలపై పోరాటం

● ఏబీవీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మణికంఠ

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సురివి మణికంఠ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నల్లగొండ హాస్టల్స్ కన్వీనర్ గోపిచంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకూరి శ్రీకాంత్, నాయకులు రాకేష్, సంతోష్, ఆసీఫ్, ఉమర్, ప్రవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చింతపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని అంగడి కుర్మపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లోని 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి గుర్తులను నెమరవేసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు జోజిరెడ్డి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. తల్లిదండ్రుల కలలు నెరవేర్చినప్పుడే విద్యార్థులను గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, యాదమ్మ, పూర్వ విద్యార్థులు చెవిటి మహేష్, బజార్ మోహన్, డి. వెంకటేష్, కొంక మురళి, బొడ్డు రాజశేఖర్, ఆకుల శ్రీకాంత్, విజయ, కవిత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బీసీలందరూ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగసంఘం భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ రంగాలలో రాణిస్తున్న బీసీ ఉద్యోగులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ యేకుల రఘుపతి, వంగ పెద్దయ్య, ముషిని అంజన్, చంద్రమౌళి, భాస్కరచారి, యేకుల రాజరావు, శ్రీనివాస్, ముషిని వీరయ్య, ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.


బీసీ ఉద్యోగులను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

దేవరకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని కోదండరామాలయంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకల పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నక్క వెంకటేష్, నేతాళ్ల వెంకటేష్, గుండాల అంజయ్య, నీల రవికుమార్, వస్కుల సుధాకర్, పగిడిమర్రి సతీష్, గుర్రం శ్రీనివాస్, ముష్టిపల్లి హరికృష్ణ, ఐతరాజు శ్యాం, నిమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

● బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహ

దేవరకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండాల అంజయ్యయాదవ్ అన్నారు. దేవరకొండలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నాగం వర్షిత్‌రెడ్డి రెండోసారి ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టి నిర్ణయాలతో బీజేపీ ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, చండీశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ

మహాసభలను విజయవంతం చేయాలి

చింతపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 17, 18న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ కోరారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహాసభకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మనోజ్, గురు, శ్రీకాంత్, కవిత, శారద, స్వాతి, మౌనిక, త్రిష, తదితరులు పాల్గొన్నారు.